# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 12 జూలై 2025


## ప్రజాదర్బార్‌లో మంత్రి

చిన్నమండెం, జూలై 11ప్రబాత వార్త :

మండలంలోని బోరెడ్డిగారిపల్లెలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. ప్రజలిచ్చే రెవెన్యూ సమస్యలకు తొందరగా పరిష్కారం చూపాలని అధికారులు ఆదేశించారు. పలు అభివృద్ధి పనులపై అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.





ఆషాడమాసం ఉత్సవంలో భాగంగా మూడోవ శుక్రవారం సందర్బంగా లక్ష మల్లె పూలతో ప్రత్యేక అలంకరణ ఓం శ్రీ కనక దుర్గాదేవి నమః శ్రీ కనకదుర్గాదేవి ఆలయం, బద్వేల్

# కూటమి పాలనలో రాష్ట్ర అభివృద్ధి : మంత్రి మండిపల్లి





గాలివీడు, జులై 11(ప్రభాతవార్త):

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరవళ్లు తొక్కుతున్నాయని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఎగువగొట్టివీడు గ్రామంలో పర్యటించారు. గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ ముఖ్య నాయకులు మంత్రికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ఒకే ఒక్క ఏడాది పాలనలోనే సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందుతున్నాయన్నారు. రాష్ట్ర అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. తీవ్రంగా విమర్శించిన ఆయన గత ఐదేళ్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలకు దుస్థితి తప్పలేదు.. అభివృద్ధి కంటే విధ్వంసమే అధికంగా కనిపించిందని వ్యాఖ్యానించారు. కూటమి పాలన ప్రజల అంచనాలను తీరుస్తోందని, అన్నదాత సుఖీభవ పథకాన్ని ఈ నెలలో అమలు చేయనున్నట్లు వెల్లడించారు. తల్లికి వందనంతో చరిత్ర సృష్టించాం ఇది మానవీయ విలువలకు ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక వైసీపీ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్ని కుట్రలు చేసినా, ప్రనజలు కూటమి ప్రభుత్వ పక్షానే ఉన్నారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కుటుంబ ఆరోగ్యమే దేశ సౌభాగ్యం



సంబేపల్లి జూలై 11 ప్రభాతవార్త

కుటుంబ ఆరోగ్యమే దేశ సౌభాగ్య మని అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్ లక్ష్మీ నరసయ్య అన్నారు. శుక్రవారం"ప్రపంచ జనాభా దినోత్సవం" సందర్భముగా జిల్లా కేంద్రం రాయచోటి లోని ఏరియా ఆస్పత్రి నుండి భారీ ర్యాలీ ని డి. ఎమ్. హెచ్. ఓ. డాక్టర్ లక్ష్మీ నరసయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డి. ఎమ్. హెచ్. ఓ. మాట్లాడుచు ప్రతి సంవత్సరం జూన్ 11 వ తేదీన"ప్రపంచ జనాభా దినోత్సవం" జరుపుకొంటున్నామని అందులోభాగంగా ఈ సంవత్సరం" ప్రణాళికబద్ధమైన మాతృత్వం కోసం గర్భధారణ మధ్య ఆరోగ్యకరమైన సమయం మరియు అ్నతరం,, అను నినాదంతో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తల్లి కావడానికి సరియైన వయస్సు స్త్రీ వయస్సు 18సంవత్సరములు, పురుషుని వయస్సు 21 సంవత్సరములుగా నిర్దేశించినట్లు తెలిపారు. తల్లి కావడానికి సరియైన వయస్సు శారీరకంగా మరియు మానసికంగా ఆరోగ్యాంగా ఉన్నప్పుడు మాత్రమే గర్భధారణ కు అనుకూలమని తెలిపారు.తల్లీ మరియు బిడ్డ శ్రేయస్సు కోసం సరైన సమయంలో గర్బదారణ మరియు బిడ్డకు బిడ్డకు మద్య అంతరం" అను నినాదంతో అవగాహన కార్యక్రమాలు అంతటా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం డి.పి.హెచ్.ఎన్. ఓ ఇంచార్జి బాలరామ రాజు మాట్లాడుచు టి. ఎఫ్. ఆర్ రేటు ను పెంచే విదంగా అర్హులైన దంపతులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని అన్నారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ నినాదాలు చేయిస్తూ, ప్లకార్డ్స్ ప్రదర్శన చేస్తూ ఏరియా ఆస్పత్రి నుండి నేతాజీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఎమ్.ఓ. కిరణ్, డి.పి.ఎమ్.ఓ. రియాజ్బేగ్, డి.ఎన్.ఎమ్.ఓ. విష్ణు వర్ధన్‌రెడ్డి, యు.పి. హెచ్.సి. వైద్యులు,ఎస్. ఓ.ఓబుల్ రెడ్డి, డి.ఎస్.ఓ కరీముల్లా, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్ బలరామ రాజు, మహమ్మద్ రఫీ, రాజగోపాల్, పర్యవేక్షకులు శ్రీనివాసులు, వెంకటేశ్వర రెడ్డి ఏ.ఎన్.ఎమ్‌లు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సౌమ్యనాధుని కళ్యాణం

### ముత్యాల తలంబ్రాలు సమర్పించిన జగన్ రాజు... పట్టు వస్త్రాలు సమర్పించిన విజయ శేఖర్ రెడ్డి



సౌమ్యనాధుని కళ్యాణోత్సవంలో మాంగల్య ధారణ దృశ్యం



ముత్యాల తలంబ్రాలు తీసుకెళ్తున్న జగన్మోహన్ రాజు



కళ్యాణోత్సవంలో భక్తుల భక్తి పారవశ్యం

రాజంపేట, జూలై 11 ప్రభాతవార్త

జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన సౌమ్యనాధుని కల్యాణోత్సవం శుక్రవారం నందలూరులో అంగరంగ వైభవంగా జరిగింది. గోవింద నామస్మరణ మధ్య టీటీడీ పురోహితులు, ఆలయ అర్చకులు శ్రీదేవి భూదేవి సమేత సౌమ్యనాధుని కళ్యాణ క్రతువు నిర్వహించారు. కళ్యాణోత్సవంలో భాగంగా సంకల్పం, గణపతి పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, యజ్ఞోపవీతం, కన్యాదానం కార్యక్రమాలను వేద పండితులు శాస్త్రక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తుల గోవింద నామ స్మరణ మధ్య కల్యాణోత్సవాన్ని మాంగల్య ధారణ కార్యక్రమాన్ని భక్తులను భక్తి పారవశంతో ముంచింది. సౌమ్యనాథ స్వామి మంగలి ధారణ చూపించిన సమయంలో భక్తులు భక్తి పారవశంతో గోవింద నామస్మరణ చేస్తూ మాంగల్యాన్ని కళ్ళకు అద్దుకొన్నారు. కళ్యాణ అనంతరం వేదమంత్రాలు మధ్య తలంబ్రాలు కార్యక్రమం చేపట్టారు. కళ్యాణానికి ముందు శ్రీదేవి, భూదేవి సమేత సౌమ్యనాధు స్వాముల కళ్యాణంకు టిడిపి జిల్లా అధ్యక్షుడు చమ్మర్తి జగన్మోహన్రాజు ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. టిడిపి అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి పట్టు వస్త్రాలను సమర్పించారు. వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం తో పలికారు. కళ్యాణం అనంతరం వేలాదిగా తరలివచ్చిన భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాజంపేట అడిషనల్ ఎస్పి రామ్నాథ్ హెగ్డే ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. కళ్యాణోత్సవంలో ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, నియోజకవర్గ జనసేన సమన్వయకర్త ఎల్లటూరు శ్రీనివాసరాజు, పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ,బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్, యెద్దల విజయ సాగర్, నందలూరు సర్పంచ్ మొదపోతుల రామ్మోహన్, నాగిరెడ్డిపల్లె సర్పంచ్ జంబు సూర్యనారాయణ, వివిధ పార్టీల పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమాలు నిర్వహించారు.

## కొటాలలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం



ప్రజలతో మాట్లాడుతున్న దృశ్యం

పీలేరు, జూలై 11 ప్రభాతవార్త :

నియోజకవర్గంలోని కలికిరి మండలంలో హత్తేగడ గ్రామపంచాయతీ కొట్టాల గ్రామంలో శుక్రవారం రాజంపేట పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షులు వాసునూరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి కరపత్రాల ద్వారా ప్రజలకు పంపిణీ చేసి వివరించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు చెల్లయ్య తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి మండల బిసి ఉపాధ్యక్షులుగా జంగమయ్య యాదవ్

ప్రొద్దుటూరు జూలై 11 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండల వైసీపీ బీసీ విభాగం ఉపాధ్యక్షులుగా వివేకానంద నగర్‌కు చెందిన నల్లదేసి జంగమయ్య యాదవ్ ను నియమించారు గత కొన్ని సంవత్సరాలుగా మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి వైసిపి అభ్యర్థుల గెలుపును తన వంతుచేసిన కృషిని గుర్తించి పార్టీ అధిష్టానం తనను బీసీ విభాగం మండల ఉపాధ్యక్షులుగా నియమించడం పట్ల జంగమయ్య సంతోషాన్ని వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ఆశీస్సులతో మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి సహాయ సహకారాలతో తనకు ఈ పదవి లభించిందని అందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి కట్టబెట్టిన పదవికి వన్నెతెచ్చేలా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## మన్నేరువాండ్లపల్లెలో మంత్రి సుడిగాలి పర్యటన

రామాపురం, జులై 11: ప్రభాతవార్త :

శుక్రవారం రోజు సాయంత్రం రామాపురం మండలం, కుమ్మరపల్లి గ్రామం, మన్నేరు వాండ్లపల్లెలో సుడిగాలి పర్యటన చేసి, ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి వారికున్న సమస్యలు తెలుసుకొని వారి సమస్యలను అధికారులకు తెలియజేసిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. తర్వాత గ్రామంలోని ఇంటింటికి డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వం అందించే పథకాలను అభివృద్ధి చేసిన పనుల గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మన్నేరు భాస్కర్ మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### గంజాయి కోసం రైళ్లలో

# పోలీసు జాగిలంతో తనిఖీలు

రాజంపేట, జూలై 11 ప్రభాతవార్త

కడపరాజంపేట మార్గంలో రైళ్లలో ఈగల్, రైల్వే, ఆర్.పి.ఎఫ్, పోలీసు, డాగ్ స్క్వాడ్ టీం లతో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.గంజాయి, నిషేధిత మాదక ద్రవ్యాలు రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణా నిర్మూలనే లక్ష్యంగా ఈగల్ టీం ఐ.జి ఆకే రవికృష్ణ ఉత్తర్వుల మేరకు కడప జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు రైళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కడపరాజంపేట మార్గంలో ముంబై సి.ఎస్.టి నుండి చెన్నై ఎగ్మోర్ వెళుతున్న రైలులో కడప మహిళా పి.ఎస్ డి.ఎస్.పి ఈ.బాలస్వామి రెడ్డి ఆధ్వర్యంలో ఈగల్, రైల్వే జి.ఆర్.పి, ఆర్.పి.ఎఫ్, స్పెషల్ పార్టీ, పోలీసు, డాగ్ స్క్వాడ్ టీం లతో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి బాలస్వామి రెడ్డి మాట్లాడుతూ జనరల్ బోగి నుండి ఏ.సి బోగీలను అన్నింటిని తనిఖీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ తనిఖీలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు, అక్రమ రవాణాను అరికట్టే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. గంజాయి అక్రమ రవాణా నిర్మూలన కొరకు ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ 1972 ఏర్పాటు చేశారని, ఈ నెంబర్ కు సమాచారం అందిస్తే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.ఈ తనిఖీలలో కడప వన్ టౌన్ ఎస్.ఐ అమర్ నాథ్ రెడ్డి, కడప రైల్వే ఎస్.ఐ సునీల్ కుమార్ రెడ్డి, ఈగల్ టీం ఎ.ఎస్.ఐ మల్లయ్య, స్పెషల్ పార్టీ, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.



రైల్వే స్టేషన్లో గంజాయి కోసం పోలీసు జాగిలంతో తనిఖీ చేస్తున్న అధికారులు

## ఈనెల 14వ తేదీన కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా

### ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగి పోగు నారాయ

కాశినాయన జూలై 11 ప్రభాత వార్త

కాసినాయన మండలం మూలపల్లి గ్రామ కాపరుస్తుంటే మహబూబ్ బాషా పొలం సర్వేనెంబర్ 25 లో 11:40 సెంట్లు పైకి ఒకటి 85 సెంట్లు భూమి సర్వే కొలతలు వేసి మండల అధికారులు అప్పగించినారని దీనికి సంబంధించిన విషయంపై ఈనెల 14వ తేదీన కడప కలెక్టరేట్ ఆఫీస్ వద్ద ఆంధ్రప్రదేశ్ దళిత గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగుపోగి నారాయణ, మహబూబ్ బాషాలు ధర్నా నిర్వహిస్తారని తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఆ భూమికి సంబంధించిన కొంతమంది దౌర్జన్యంగా నారాయణ, మహబూబ్ బాషా లకు ప్రాణహాని ఉందని లెటర్ ఇచ్చి పోలీస్ లు తీసుకో కుండా నాగుపోగి నారాయణ దళితుడని నానారకాలుగా దుర్భాషలాడి చాలా ఇబ్బందులకు గురి చేశారు అన్నారు. ఎమ్మార్వో చెప్పిన ఖాతాలు చేయకుండా పోలీస్ స్టేషన్లో పెట్టి చాలా ఇబ్బందులకు గురి చేశారన్నారు. కావున కలెక్టర్ ఎస్పీ దౌర్జన్యం చేసిన వారిపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని కోరారు.



# ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్ళండి



బాబు మోసంపై స్కానర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

మదనపల్లె, జులై 11 ప్రభాతవార్త :

కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఇంటింటా తీసుకెళ్ళాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఓ ప్రైవేటు కళ్యాణ మండపంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో బాబు షూరిటీ, మోసం గ్యారెంటీపై వైకాపా నియోజకవర్గ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. ముఖ్యంగా సూపర్‌సిక్స్ పథకాల విఫలంపై వైకాపా కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. గతంలో వైకాపా అధికారంలో ఉన్నప్పుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేసి ప్రస్తుత కూటమి ప్రభుత్వ విఫలంపై ఇంటింటా తెలియజేయాలన్నారు. కార్యకర్తలందరూ ఐక్యంగా ఉండి పార్టీని బలోపేతం చేయాలన్నారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కార్యకర్తలకు అండగా ఉంటారని బరోసా ఇవ్వడం జరిగిందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో వైకాపా గెలుపొందేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. తంబళ్ళపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వ మోసాలను కార్యకర్తలు ఇంటింటా ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రతి కార్యకర్త ధైర్యంగా ఉండి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్‌అహ్మద్, సుగవాసి బాలసుబ్రమణ్యం, మేయర్ సురేష్‌బాబు, పరిశీలకులు అనూషరెడ్డిలు మాట్లాడుతూ ఏడాదికే కూటమి ప్రభుత్వం అన్ని విధాల వైఫల్యం చెందిందన్నారు. ప్రజల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వానికి త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ మనూజారెడ్డి, రాష్ట్ర మేదావుల సంఘం సలహాదారుడు దండు శేఖర్‌రెడ్డి, జడ్పిటిసి ఉదయ్ కుమార్, వైస్ ఛైర్మెన్‌లు జింకాచలపతి, నూర్‌అజాం, షమీంఅస్లాం, ఎస్.ఎ. కరీముల్లా, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో 80 శాతం కూలీలకు పని కల్పించండి



తంబళ్లపల్లె జూలై 11 ప్రభాతవార్త ః

మండలంలోని ప్రతి గ్రామంలో ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన 80 మంది కూలీలకు పని కల్పించాలని క్షేత్ర సహాయకులను ఏపీ డి నందకుమార్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఆయన క్షేత్ర సహాయకుల సమీక్షలో ఆయన పంచాయతీల వారీగా కూలీల సంఖ్య, చేస్తున్న పనుల వివరాలను కనుగొని పనుల్లో వేగం పెంచాలని సూచించారు. నేటి నుండే ప్రతి గ్రామంలో ఎస్సీ, ఎస్టీలతో బాటు వికలాంగులకు సైతం పని కల్పించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. ఎంపీడీవో థామస్ రాజా మాట్లాడుతూ పండ్లతోటల పెంపకాలపై రైతులకు అవగాహన కల్పించి మొక్కల నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. టెక్నికల్ అసిస్టెంట్లు సైతం క్షేత్ర సహాయకుల సహకారంతో కూలీల సంఖ్య పెంచడానికి తమ వంతు సహకారం అందించాలన్నారు. ఈ సమీక్ష లో ఎంపీడీవో థామస్ రాజా, ఏపీవో అంజనప్ప, ఈసీ మహేష్, టెక్నికల్ అసిస్టెంట్లు పుష్పకుమారి, సుజాత , బాలగంగాధర్ , భూదేవి క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



బ్యాగుల పంపిణీ చేస్తున్న పాలకుంట శ్రీనివాసులు

పీలేరు జూలై 11 ప్రభాతవార్త :

నియోజకవర్గంలోని కలకడ మండలం, కోన గ్రామంలో కోన ,బంగారు పల్లి, గంగిరెడ్డి గారి పల్లి లో ప్రాథమిక పాఠశాలల్లో మరియు అంగన్వాడీ స్కూళ్లలో సుమారు 250 మంది విద్యార్థిని ,విద్యార్థులకు స్కూల్ బ్యాగులను చేనేత కార్మిక చెంగల శివశంకర్ ఆధ్వర్యంలో జరిగిన ..కార్యక్రమం లో కలకడ మండలం క్లస్టర్ ఇంచార్జ్ బరకం శ్రీనివాసులు రెడ్డి జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, స్థానిక టిడిపి నాయకులు మాజీ సర్పంచులు సిబ్బాల చంద్రమోహన్, గుడిటి త్యాగరాజు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు.. మాట్లాడుతూ స్కూళ్లలో విద్యార్థులకు మధ్యాహ్నం నాణ్యమైన భోజనం అందించి, విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా చెంగల శివశంకర్ విద్యార్థులకు ఉచితంగా విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేయడం అభినందనయ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల తెలుగు రైతు అధ్యక్షులు ఎం వి బాబు నాయుడు, చేనేత కార్మికులు గుడిటి గురుస్వామి బాలయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 2 వ విడత అడ్మిషన్లకై దరఖాస్తుల ఆహ్వానం

ఎడ్యుకేషన్ జూలై 11 ప్రభాతవార్త :

ప్రభుత్వ మైనారిటీస్ ఐటిఐ నందు నందు 2 వ విడత అడ్మిషన్లకై 10 వ తరగతి పాస్ లేదా ఫెయిల్ అయిన, ఇంటర్ పాస్ లేదా ఫెయిల్ అయిన ఆపై అర్హతలు వున్న విద్యార్థిని, విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నారు. అభ్యర్థులు నేరుగా తమ 10 వ తరగతి మార్కుల జాబితా, టి.సి., కుల ధృవీకరణ పత్రం, ఆధార్, ఫోటో, మెయిల్ ఐ. డి., మొబైల్ నంబరు తీసుకొని ఐ.టి. ఐ వద్దకు వచ్చి ఉచితముగా ఆన్లైన్ ద్వారా [illegible] అను పోర్టల్ లో దరఖాస్తును సమర్పించవలెను. అభ్యర్థులు స్వయముగా కూడా దరఖాస్తును వెబ్ సైట్ లో రిజిస్టర్ చేసుకొనవచ్చును. రిజిస్టర్ చేసిన దరఖాస్తును తప్పని సరిగ వెరిఫికేషన్ చేయాలి. ఐ. టి. ఐ నందు ఎలక్ట్రీషియన్, డీజిల్ మెకానిక్, కంప్యూటర్స్ (కోపా) కోర్సులకు 10 వ తరగతి ఉత్తీర్ణత మరియు వెల్డర్ ట్రేడ్ కొరకు 10 వ తరగతి ఫెయిల్ అయిన వారు కూడా అర్హులు. ఆసక్తి కల్గిన వారు వెంటనే ఈ నెల అనగ జులై 15,2025 లోగ దరఖాస్తులను సమర్పించి అవకాశమును సద్వినియోగపరుచుకొనవలెనని ప్రిన్సిపల్ లీ. జ్ఞాన కుమార్ తెలియజేస్తున్నారు.

## పిలేరులో ప్రపంచ జనాభా దినోత్సం



ర్యాలీలో మాట్లాడుతున్న డాక్టర్ చంద్రశేఖర్

పీలేరు జూలై 11 ప్రభాతవార్త:

కుటుంబ నియంత్రణ లో సురక్షితమైన సులువైన పద్ధతులు పాటిస్తే తల్లి బిడ్డల భవిష్యత్తు పరిపూర్ణం అని పీలేరు ప్రాంతీయ ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్. చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా పీలేరు ప్రాంతీయ ఆసుపత్రి ప్రాంగణం నుండి డాక్టర్ చంద్రశేఖర్ వారి ఆధ్వర్యములో అవగాహన మరియు ర్యాలీ ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. చిన్న కుటుంబం చింతలేని కుటుంబం అని నినాదాలు చేస్తూ " ర్యాలీ ప్రారంభించడమైనది. డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి ప్రసవానికి మధ్య విరామం మాత శిశు ఆరోగ్యానికి క్షేమదాయకమని, నూతన విధానాల్లో బాగమైన తాత్కాలిక,శాశ్విత కుటుంబ నియంత్రణ పద్దతులపై అవగాహన కలిగి ఆచరించాల్సిన ఆవశ్యకతను గూర్చి చంద్రశేఖర్ వివరించారు. కుటుంబ నియంత్రణ పద్దతులపై ఆందోళన అపోహలకు తావియ్యరాదని, తలుపుల,రేగల్లు వైద్యాధికారులు చంద్రశేఖర్, రాధమాధవి సంయుక్తంగా తెలిపారు. కార్యక్రమంలో తలుపుల,రేగల్లు డాక్టర్ చంద్రశేఖర్ ,రాధమాధవి,డిప్యూటీ హెచ్ఇఓ కృష్ణమ్మ, సిహెచ్ఓ సరస్వతి,పర్యవేక్షకులు కుసుమ,చిన్నప్ప,మోహన్, అందరూ ఏ.యన్.యం.లు, సి.హెచ్ఓలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యదర్శుల సంఘం అధ్యక్షునిగా వెంకటరమణారెడ్డి

నిమ్మనపల్లె, జులై 11 ప్రభాతవార్త :

నిమ్మనపల్లె మండలంలోని కార్యదర్శులు నూతన కార్యవర్గాన్ని ఉపమండల పరిషత్ అభివృద్ధి అధికారి బాలరాజు ఆధ్వర్యంలో ఎన్నుకొన్నారు. అధ్యక్షునిగా వెంకటరమణారెడ్డి, ఉపాధ్యక్షులుగా గాయత్రి, కోశాధికారిగా నాగభూషణం, ప్రధాన కార్యదర్శిగా గౌతమి, మీడియా ప్రతినిధిగా రజిత, సభ్యులుగా రాజశేఖర్, సరస్వతి, రాకేష్, తస్లీం నియమితులయ్యారు.

## రోడ్డు భద్రత నిబంధనలు పాటించండి

తంబళ్లపల్లె జూలై 11 ప్రభాతవార్త ః

వాహన చోదకులు రోడ్డు భద్రత నియమ నిబంధనలు కచ్చితంగా పాటించి క్షేమంగా గమ్యస్థానాలకు చేరాలని ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి హితవు పలికారు. శుక్రవారం వాహన తనిఖీలో భాగంగా పలు వాహనాలను తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలని, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలించరాదని, హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, అతివేగం ప్రాణాంతకమని వాహన చోదకులకు సూచనలు చేశారు. రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించకపోతే జరిమానా తో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట ఏఎస్ఐ నజీర్ భాష, రాఘవేంద్ర తదితరులు ఉన్నారు.



## పోక్సో కేసులో
# ముద్దాయికి మూడేళ్ల జైలు శిక్ష

మదనపల్లె క్రైమ్, జూలై 11 ప్రభాతవార్త.

పోక్సో కేసులో ముద్దాయికి మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ చిత్తూరు పోక్స్ కోర్టు నాయమూర్తి శంకరరావు తీర్పు నిచ్చారు. ఏపీపీ మోహన్ కుమారి, వన్ టౌన్ సిఐ ఎరిసా వల్లి తెలిపిన వివరాల మేరకు.. మదనపల్లె బాలికల హైస్కూల్ దగ్గర 2017లో సుభాష్ రోడ్డు కు చెందిన చంద్రశేఖర్ ప్రభుత్వ బాలికల పాఠశాల వద్ద బాలికలను చూసి మూత్ర విసర్జన చేయడం, అసభ్యకరంగా ప్రవర్తించడం సైగలు చేయడంతో అప్పటి పాఠశాల హెడ్ మాస్టర్ పద్మజ పిర్యాదు మేరకు ఒకటవ పట్టణ ఎస్సై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఈ కేసులో కోర్టు పూర్వాపరాలను విచారించిన పిదప నిందితుడిపై నేరం రుజువు కావడంతో మూడేళ్ల జైలు శిక్ష, 5000 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

## విద్యార్థికి రూ.3 వేల నగదు బహుమతి



గాలివీడు, జులై 11(ప్రభాతవార్త):

పదవ తరగతిలో 572 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన బాయ్స్ హైస్కూల్ విద్యార్థి గణేష్‌నాయుడును అభినందిస్తూ ఆంగ్ల ఉపాధ్యాయురాలు టి.రాజేశ్వరి రూ.3 వేల నగదును విద్యార్థికి అందజేశారు. గురువారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పీటీఎం కార్యక్రమంలో భాగంగా వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవమ్మ చేతుల మీదుగా నగదు బహుమతిని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించే విధంగా నగదు బహుమతులను ప్రదానం చేసేందుకు అదే పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలు దాతలుగా ముందుకు రావడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మొహమ్మద్‌జాఫర్ హుస్సేన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులకు శిక్షణా కార్యక్రమం

గాలివీడు, జులై 11(ప్రభాతవార్త):



సేవ్ ట్రీస్ సంస్థ సహకారంతో రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా రైతులకు మొక్కలను పంపిణీ చేస్తూ వాటని ఎలా సంరక్షించుకోవాలనే అంశంపై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్స్ సంస్థ కోఆర్డినేటర్ శ్రీనివాసులు, సేవ్ ట్రీస్ సంస్థ రిసోర్స్ పర్సన్ సాయిచరణ్, అరుణ్‌కుమార్‌లు మాట్లాడుతూ గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, పెద్దమండెం, చిన్నమండెం, సుండుపల్లె మండలాల్లో నీటిసౌకర్యం కలిగిన రైతులను ఎంచుకుని ఉచితంగా మొక్కలను పంపిణీ చేస్తున్నామన్నారు. మెయిన్ క్రాఫ్‌గా మామిడి, బార్డర్ క్రాఫ్‌గా మహాగని, ఎర్రచందనం, కొబ్బరి మొక్కలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా మొక్కలకు గుంతలు తీయడం, నాటే విధానం, భూసార పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కిరణ్, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

## సురేంద్రను పరామర్శించిన అతికారి క్రిష్ణ

సిద్ధవటం జూలై 11 ప్రభాతవార్త:



మండలం మాధవరం1 గ్రామపంచాయతీ పార్వతీపురం గ్రామానికి చెందిన జనసేన పార్టీ కార్యకర్త సురేంద్ర స్కూటర్ పై ప్రయాణిస్తుండగా వేగంగా వచ్చి కారు ఢీ కొనడంతో తీవ్ర గాయాలపాలయ్యి కాళ్ళు చేతులు విరిగి భార్యాభర్తలు ఇద్దరూ కడపలోని వేర్వేరు హాస్పిటల్లలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త శ్రీ అతికారి క్రిష్ణ శుక్రవారం సురేంద్రను పరామర్శించి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కార్డు ద్వారా వారికి తక్షణ సాయంగా పార్టీ అదిస్టానానికి తెలిపి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక భరోసా కల్పించాలని కోరినట్లు తెలిపారు.

# వారి గెలుపు వెనక పూర్ణిమ



**2014 ఏషియన్ క్రీడలు.. శ్వేతా చౌదరి షూటింగ్‌లో కాంస్యం గెలిచింది. అలా విజేతలను ప్రకటించగానే.. ఆమె భర్త నుంచి పూర్ణిమకి ఫోన్! కాల్ కనెక్ట్ అవ్వగానే భావోద్వేగంతో 'థాంక్యు' అనే చెప్పాక అతనికీ నోట మాట పెగల్లేదు. ఇంకోసారి హీనా సిద్ధూ బంగారు పతకం గెలిచినప్పుడూ అంతే! అయితే ఈ సారి హీనానే నేరుగా ఆ మెడల్‌ని తెచ్చి పూర్ణిమ మెడలో వేసింది. అసలు ఎవరీ పూర్ణిమ రమణ్ గోమ్‌దిర్? వీళ్ల గెలుపులో ఆమె పాత్ర ఏమిటంటే..**

ఇంట్లో ఎవరికీ క్రీడా నేపథ్యం లేదు. కానీ క్రికెట్ వస్తోందంటే పూర్ణిమ కుటుంబమంతా టివి ముందుకు చేరిపోతారు. ఇక బామ్మ సంగతైతే అసలు చెప్పనక్కర్లేదు. 80 ఏళ్ల వయసున్నా టెస్ట్ క్రికెట్ మ్యాచ్‌లనీ ఆసక్తిగా చూసేది. వాటిని ఆవిడ విశ్లేషిస్తోంటే పూర్ణిమ ఆసక్తిగా వినేవారు. అసలు బామ్మ నుంచే క్రికెట్‌పై ప్రేమ మొదలైందామెకు. ఈమె స్వస్థలం ఢిల్లీ. అహ్మదాబాద్, ఢిల్లీల్లో పెరిగారు. స్కూల్ క్రికెట్ టీమ్‌లో ఆడినా తరవాత కొనసాగించలేక పోయారు. కానీ ఆటలకు సంబంధించిన కెరియర్‌నే ఎంచుకోవాలన్నది పూర్ణిమ కల. కానీ ఇంట్లోవాళ్లకేమో తను వైద్యవిద్య చదివితే చూడాలని ఆశ. ఏం తోచక చూస్తోన్న పూర్ణిమకు ఆమె అంకుల్ ఫిజియోథెరపీ చదవమని సలహానిచ్చారు. అప్పుడైతే ఆటగాళ్లతో కలిసి పనిచేయొచ్చు. అమ్మానాన్నల కలా నెరవేతుందని బెంగళూరులోని రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ నుంచి బ్యాచిలర్స్, మంగళూరులోని డా.ఎంవీ శెట్టి కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ నుంచి పిజి పూర్తి చేశారు.



**ఆట నేర్చుకుని మరీ..** అమ్మాయి.. పైగా బక్కపలచన. ఈమె ఎలా ఈ రంగంలో నెగ్గుకొస్తుంది. సహాధ్యాయులు ఎన్నోసార్లు తన ముందే ఈ సందేహాన్ని వెలిబుచ్చేవారు. కానీ పూర్ణిమ అవేమీ పట్టించుకోకుండా కష్టపడి చదివారు. చదువు పూర్తవడంతోనే తొలి అవకాశం తలుపు తట్టింది. 2010 కామన్‌వెల్త్ క్రీడల్లో పోటీపడుతోన్న సీఆర్‌పిఎఫ్ షూటింగ్ టీమ్‌కి 'స్పోర్ట్స్ ఫిజియో'గా పనిచేసే అవకాశం దక్కించుకున్నారు. ఆట సాధనలో భాగంగా, వ్యాయామం చేసేటప్పుడు క్రీడాకారులు గాయాల పాలు అవ్వడం చూస్తుంటాం కదా. అలా కాకుండా జాగ్రత్తలు సూచించడం, పొరపాటున ఏదైనా ప్రమాదానికి గురైనా త్వరగా కోలుకునేలా చూడటం వంటివి ఈమె విధులు. ఉత్సాహంగా బాధ్యతలు నిర్వర్తించారు. దీంతో టెన్నిస్, రెజ్లింగ్.. ఇలా భిన్న క్రీడాకారులతో పనిచేసే అవకాశాలొచ్చాయి. అప్పుడే ఓ ఆలోచన తట్టింది పూర్ణిమకు. క్రీడాకారులకు సలహా ఇవ్వడం తేలికే. కానీ అవి వాళ్లకు నిజంగా ఉపయోగపడితేనే కదా ప్రయోజనం అనిపించింది. అది సాధ్యమవ్వాలంటే ఆట గురించి తెలిసుండాలి అనుకున్నా. అందుకే కోచ్‌ల దగ్గరికి వెళ్లి ఆటను నేర్పించమని అడిగా. కొత్తల్లో గాయాలు అవుతాయన్నా పర్లేదని చెప్పి మరీ నేర్చుకున్నా. అది ఆటగాళ్ల గురించి లోతుగా తెలుసుకునే వీలు కల్పించింది అంటారు పూర్ణిమ. ఈ తత్వమే ఆమెకు ఒలింపిక్స్‌లో పాల్గొనే క్రీడాకారులతో పనిచేసే వీలు కల్పించింది.

**విజేతలుగా చేయాలని....** ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ (ఓజీక్యూ).. పూర్ణిమ పనితీరును గమనించి, తమతో కలిసి పనిచేయమని ఆహ్వానించింది. ఓజీక్యూ.. సత్తా ఉన్న క్రీడాకారురలను ఎంపిక చేసి, ఆరోగ్యకరమైన ఆహారం దగ్గర్నుంచీ కోచింగ్, అవసరమైన పరికరాలు అందించడం వరకూ అన్ని అంశాల్లో సాయం చేస్తుంది. తగిన శిక్షణనిచ్చి మెరికల్లా తీర్చిదిద్దుతుంది. ప్రకాశ్ పదుకోణ్, విశ్వనాథన్ ఆనద్, నీరజ్ బజాజ్, విద్యా షా వంటి ఎందరో ఈ సంస్థలో డైరెక్టర్లుగా ఉన్నారు. ఓజీక్యూతో కలిసి పూర్ణిమ 14 ఏళ్లుగా ఒలింపిక్స్ పారాలింపిక్స్ అభ్యర్థులకు శిక్షణలో సాయమందిస్తు న్నారు. మెడికల్‌సైన్స్ విభాగానికి అధిపతిగా సంబంధిత బృందాన్నీ నడిపిస్తున్నారు. శ్వేత ఏషియన్ క్రీడలకు సిద్ధమయ్యేటప్పటికి వెన్నునొప్పితో బాధపడుతోంది. హీనాకేమో గాయంతో సమస్య. వీళ్లే కాదు.. ఇలాంటి సమస్యలతో సతమతమయ్యే మరెందరో క్రీడాకారులు వాటిని అధిగమించి పతకం సాధించినప్పుడు నేనే గెలిచా అన్నంత ఆనందం అనే పూర్ణిమ ప్రో టెన్నిస్ అకాడమీలోనూ సేవలందిస్తున్నారు. ఇంటర్నేషనల్ రగ్బీ టోర్నమెంట్‌కి డోపింగ్ కంట్రోల్ ఆఫీసర్‌గా పనిచేశారు. ట్రాన్స్‌స్టాడియా యూనివర్సిటీకి ప్రోగ్రామ్ డైరెక్టర్ కూడా.

# చినుకుల్లోనూ మెరుపులీనుతూ..



సీజన్ ఏదైనా.. ముఖం అందంగా మెరవాలనుకుంటాం. అయితే ఈ వర్షాకాలంలో తడిసినప్పుడు మేకప్ కరుగుతుంది. ముఖమంతా ప్యాచ్‌లుగా కనిపించడంతో ఇబ్బందిగా అనిపిస్తుంది. అలాకాకుండా ఉండాలంటే మేకప్‌లో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే చాలంటున్నారు నిపుణులు.

చర్మాన్ని ఈ సీజన్‌లో పొడారనివ్వకుండా జాగ్రత్తపడాలి. వాతావరణం చల్లగా ఉందంటూ నీటిని తీసుకోకుండా ఉండకూడదు. శరీరానికి కావాల్సినంత నీటిని అందించాలి. అప్పుడే చర్మం ఆరోగ్యంగా తేమగా ఉంటుంది. ఇక మాయిశ్చరైజర్ విషయానికొస్తే మిగతా కాలాల్లో వాడే దానికి ప్రాధాన్యం ఇవ్వకూడదు. ఇది ముఖాన్ని జిడ్డుగా మారుస్తుంది. ఆ తరవాత ముఖంపై వేసే మేకప్‌నూ ప్రభావితం చేస్తుంది. బదులుగా నాణ్యమైన, నీటి ఆధారిత మాయిశ్చరైజర్‌ను ఎంచుకుంటే సరి. ఇది మేకప్‌కు మంచి బేస్ అవుతుంది. చినుకులు పడినప్పుడు కూడా ముఖంపై ప్యాచెస్‌లా కనిపించనివ్వదు. మస్కారా కూడా వాటర్‌ప్రూఫ్ అయితేనే మేలు. కళ్లకు పెట్టిన వెంటనే త్వరగా ఆరుతుంది. తడికి కరగకుండానూ ఉంటుంది. మేకప్ తీసేయాలనుకున్నప్పుడు గులాబీనీళ్లలోనో కొబ్బరినూనెలోనో ముంచిన దూదితో తేలికగా శుభ్రం చేయొచ్చు.

**పౌడర్ ఆధారితంగా...** ముఖ చర్మం మృదువుగా మెరిసేలా కనిపించడానికి ముందుగా వేసే ప్రైమర్ విషయంలో మ్యాట్ ఫినిష్ ఇచ్చేదాన్ని ఎంచుకోవాలి. మేకప్ చెరిగిపోకుండా ఇది నిలపగలుగుతుంది. అలాగే మేకప్‌లో క్రీమ్స్ వినియోగంకన్నా పౌడర్ వాడితే మంచిది. ఈ సీజన్‌లో లైట్ వెయిట్ లిక్విడ్ ఫౌండేషన్‌లో ముందుగా కొంచెం వదులుగా ఉండే పౌడర్ కలుపుకోవాలి. మందపాటి ఫౌండేషన్ బ్రష్‌తో తేలికపాటిలేయర్స్‌గా అప్లై చేయాలి. ఈ విధానంలో ముఖం తడిసినా ప్యాచెస్‌లా కనిపించదు. స

**తక్కువగా....** లిప్‌స్టిక్ గ్లాసీగా కనిపించేది కాకుండా మ్యాట్ లుక్ ఇచ్చేది తీసుకోవాలి. అనుకోకుండా చినుకుల్లో తడిసినప్పుడు ఇది చెరగకుండా, పెదవులకు న్యూట్రల్ టింట్ ఇస్తుంది. ఎక్కువ సమయ తాజాగా కనిపించేలానూ చేస్తుంది. అంతేకాదు, వర్షాకాలంలో ఎంత తక్కువ మేకప్ వేస్తే అంత మంచిది. చెక్కిళ్లు, గడ్డం, ముక్కు చివర, కనుబొమల మధ్య మానరతం వాటర్‌ప్రూఫ్ కన్సీలర్‌ను బ్రష్‌తో కాస్తంత హైలైట్ చేయగలిగితే చాలు. చివరగా మేకప్ సెట్టింగ్ స్ప్రే తప్పనిసరి. ఇది మేకప్ కరగకుండా కాపాడుతుంది. చినుకుల్లోనూ మెరిసే మోము సొంతమవుతుంది.

# అమ్మాయి తలలో పేలా?



**చదరువుతున్నా, నిద్రపోతున్నా కొంత మంది చిన్న పిల్లలు అసంకల్పితంగా తలను గోక్కుంటూనే ఉంటారు. పేల సమస్యే ఇందుకు కారణం. చిన్నారి మనస్వి జుట్టేమో ఎప్పుడూ నిర్జీవంగానే కనిపిస్తుంది. తల దువ్వుతుంటే చాలు చుండ్రు పొట్టులా రాలుతుంది.** పిల్లల కురులు ఆరోగ్యంగా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియక సతమతమవుతుంటారు చాలామంది తల్లులు. అలాంటివారికోసమే ఈ చిట్కాలు.

**తడి లేకుండా..** ఆటపాటల్లో మునిగి తేలే చిన్నారులకు చెమట ఎక్కువగా పడుతుంది. పనుల ఒత్తిడో, తరవాత మాట వినరనే అనుమానమో చాలామంది తల్లులు.. తలస్నానం చేశాక తడి పూర్తిగా ఆరకుండానే రబ్బరు బ్యాండ్ పెట్టేస్తారు. ఇలా చేయడం వల్లా చుండ్రు ఇబ్బంది పెడుతుంది. జుట్టూ నిర్జీవంగా మారుతుంది. అలాకాకుండా జుట్టుని పూర్తిగా ఆరనిచ్చాక జడ వేయడం, రోజు విడిచి రోజు తప్పనిసరిగా తలస్నానం చేయడం అలవాటు చేయాలి. ఇలా చేస్తే చుండ్రు దరిచేరదు.

**పేలు లేకుండా...** తలస్నానం చేయడానికి ముందు కప్పు కొబ్బరినూనెలో రెండు చుక్కల వేపనూనె కలిపి తలకు రాసి మర్దన చేయండి. అరగంటయ్యాక గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరి. ఇలా వారినికోసారి చేస్తుంటే సమస్య దూరమవుతుంది. లేదంటే ఆముదం కొబ్బరినూనె మిశ్రమాన్నీ పట్టించొచ్చు. వేప, ఆముదంలో ఉండే రసాయనాలు, చేదు.. పేలు పారిపోయేలా చేస్తాయి.

**నిగనిగలాడేలా:** కొబ్బరినూనెలో పచ్చి ఉసిరి ముక్కలు, కాసిన్ని మెంతులు వేసి మరిగించండి. దీన్ని తలస్నానం చేయడానికి ముందు రాసుకోండి. అలానే శీకాయ, కుంకుడు కాయల్ని నీళ్లల్లో ఉడికించి రసం తీయండి. ఈ మిశ్రమాన్ని గాలిచొరని సీసాలో పోసుకుని నేచరల్ షాంపూలా వాడుకోండి. ఇవి బుజ్జాయి జుట్టుని ఆరోగ్యంగా ఉంచడంతో పాటు నిగనిగలాడేలా చేస్తాయి. □

## కఠిన చర్యలు తప్పవు

బద్వేలు, జులై 11, ప్రభాతవార్త

నియోజకవర్గంలో గత కొంతకాలంగా పేదల భూములపై దృష్టిసారించిన ముఠా ఫోర్జరీ పత్రాలతో అమాయకుల భూముల కబ్జాకు పాల్పడుతోందనీ, ఇటీవలి కాలంలో బద్వేల్ పోలీసులు వీరి అరెస్ట్ పై టీడీపీ బద్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రితేష్ రెడ్డి స్పందించారు. ఈ దోపిడీపై తాను మొదటినుంచే పోరాటం చేస్తున్నానన్నారు. తాను నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్న సమయంలోనే గత ప్రభుత్వ హయాంలో అనేక భూములు కబ్జా చేయబడ్డాయని వాటిని తిరిగి వారికి అందేలా చూస్తానని ప్రజలకు హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన మరోసారి గుర్తు చేశారు. పేదల ఆస్తులను దోచుకుని దౌర్జన్యానికి పాల్పడిన వారిని ఎంతటి వారైనా ఏ స్థాయి వారైనా కూటమి ప్రభుత్వం ఏ మాత్రం ఉపేక్షించదు అని రితేష్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి పారదర్శక విచారణ జరిపి, నిందితులకు తగిన శిక్షలు విధించాలని సంబంధిత అధికారులను ఆయన కోరారు. బద్వేల్ ప్రజల ఆస్తులు కాపాడేలా కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని, ఇది మంచి పరిపాలనకు నిదర్శనమన్నారు.

## పేరు మార్పు

పాత పేరు: కంగటి సీలం సునీ తచిరునామా: డో. నెం. 2/294, రాజా రెడ్డి వీధి, న్యూ డ్రైవింగ్ స్కూల్ ఎదురుగా, కడప, వైఎస్ఆర్ జిల్లా, ఏపీ.ఇక్కడ నేను నా పేరు సీలం సునీతగా మార్చుకోవడం జరిగింది. కొత్త పేరు: సీలం సునీత, భర్త కంగటి వెంకట రమణ రెడ్డి.ఇకపై నా కొత్త పేరు సీలం సునీత అని పిలవాలి.

# వ్యవసాయానికి లాభసాటిగా సబ్సిడీ రూపంలో డ్రోన్లు పంపిణీ

కె.వి పల్లి జూలై 11 ప్రభాతవార్త:

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ప్రతి నిరుపేద ఇంట సంక్షేమ సంబరం కొనసాగుతుందని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. కె.వి పల్లి మండలం లక్ష్మి రెడ్డి గారి పల్లిలో "సుపరిపాలన తొలి అడుగు"కార్యక్రమంలో పాల్గొని ఇంటింటా తిరిగి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన హామీలన్నీ ఒక్కటి ఒక్కటిగా నెరవేరుస్తూ ఏ గడపలో అడుగు పెట్టిన వారి ముఖాల్లో సంక్షేమ సంబరం కనబడుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, ప్రజలను వారి సమస్యలను అడిగి తెలుసుకుని అక్కడికక్కడే అధికారులకు పిలిపించి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం రైతులకు సబ్సిడీ రూపంలో వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు తక్కువ వ్యయంతో పంటలు సాగు చేయడానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ క్రమంలో రైతులకు డ్రోన్ రాయితీ రూపంలో అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. ఈ


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకొని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని ఆయన సూచించారు. ఆయన మల్లారపు వాండ్లపల్లిలో రైతులతో కలిసి వ్యవసాయానికి డ్రోన్లతో మందులు పిచికారి చేశారు. ఈ కార్యక్రమం ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాలు నల్లారి అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య

# పరస్పర సహకారం అవశ్యం

తహశీల్దార్ ధనంజనేయులు


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

కురబలకోట, జులై 11 ప్రభాతవార్త :

విద్యార్థుల భవిష్యత్తుకున బంగారు బాటలు వేయాలంటే ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య పరస్పర సహకారం ఎంతో అవసరమని కురబలకోట తహశీల్దార్ ధనంజనేయులు అన్నారు. అంగళ్ళు సమీపంలోని విశ్వం సిబిఎస్ఈ పాఠశాలలో పిటిఎం-2 సమావేశం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న తహశీల్దార్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తును తల్లిదండ్రుల పాత్ర ఎంతో ఉందన్నారు. భూమిని కాపాడడానికి గ్రీన్ఇండియా స్ఫూర్తిని కొనసాగించేందుకు తల్లిదండ్రుల పేరుమీద మొక్కలను నాటి సంరక్షించాలని కోరారు. అనంతరం గురుపౌర్ణమిని పురస్కరించుకొని పిల్లలు తల్లిదండ్రులకు పాదాభివందనాలు చేశారు. విద్యాసలహాదారుడు కాశయ్య మాట్లాడుతూ విశ్వంస్కూల్ సిబిఎస్ఈ అద్భుతమైన ఫలితాలు సాధిస్తోందని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రోజనిప్రియ ప్రసంగించారు. కళాశాల ఛైర్మెన్ ఎం.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు తల్లిదండ్రుల మధ్య సహకారం అందించడం పట్ల సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఓ మంజునాథ్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాహనాల వేలం వేయబడును

మైదుకూరు, జులై 11, ప్రభాతవార్త:

మైదుకూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ కడప వారి ఆదేశాల మేరకు ఎక్సైజ్ నేరములలో పట్టుబడిన రెండు ద్విచక్ర వాహనాలను మరియు కారును 14 తేదీన మైదుకూరు పోరుమామిళ్ల రోడ్డు తెలుగుగంగ కాలని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ప్రాంగణంలో వేలము వేయబడును, ఎస్.ధీరజ్ రెడ్డి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మైదుకూరు వారు తెలియజేశారు.

## సరైన ప్రణాళిక ఉంటే జనాభా ఒక వరం




తొండూరు జులై 11 ప్రభాతవార్త:

జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల తొండూరు యందు ప్రధాన ఉపాధ్యాయుడు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవ అవగాహన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అవగాహన, ప్రణాళిక ఉంటే జనాభా ఒక వరం, తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు, బిడ్డకు,బిడ్డకు మధ్య ఎడం. సాంకేతిక వినియోగం ద్వారా జనాభాను అభివృద్ధికి కొరకు ఉపయోగిద్దాం లాంటి నినాదాలతో హైస్కూల్ నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మల్లయ్య మాట్లాడుతూ భారత దేశ జనాభాలో 35 సంవత్సరాల వయస్సు కల్గిన యువత 65 శాతం ఉన్నదని పారిశ్రామిక, ఆర్థికపురోగాభి వృద్ధికి తోడ్పడుతుందని. గ్రామీణ, పట్టణ తేడాలను రూపు మాపి, పెరుగుచున్న జనాభాను అభివృద్ధి వైపు పురోగమించాలని ఆయన తెలిపారు. మానవహారం ద్వారా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయులు, వ్యాయౌపద్యాయుడు సూరి, ఆరోగ్య కార్యకర్తలు సతీష్, నాగరత్నమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి అట్లూరు మండల కన్వీనర్‌గా రామకృష్ణారెడ్డి

బద్వేల్ అర్బన్, జూలై 11, ప్రభాతవార్త



నియోజకవర్గంలోని భారతీయ జనతా పార్టీ అట్లూరు మండల కన్వీనర్‌గా రామకృష్ణారెడ్డినీ, కో కన్వీనర్ తమ్మినేని శివ ప్రసాద్‌లను బిజెపి కడప పార్లమెంట్ కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు ఎంపిక చేశారు. అలాగే గోపవరం మండల కన్వీనర్ గా పోకల వెంకటేశ్వర్లును, కో కన్వీనర్‌గా మల్లెం కొండ రాజులను పార్టీ నాయకులతో కలిసి నియమించినట్లు తెలిపారు. పార్టీ అభివృద్ధికి తమ వంతు తోడ్పాటు అందిస్తామని అలాగే తమ ఎన్నికలకు సహకరించిన బొమ్మల సుబ్బరాయుడుతో పాటు పలువురికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ అసెంబ్లీ కన్వీనర్ భాస్కర్ రెడ్డి ,బద్వేల్ రూరల్ మండల అధ్యక్షులు సుబ్బారెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్ రెడ్డి, పోరుమామిళ్ల మండల అధ్యక్షులు నాగేంద్ర, ఓబీసీ మోర్చా నాయకులు రమణచారి, బద్వేల్ అసెంబ్లీ కో కన్వీనర్ పండరి, బిజెపి నాయకులు సుధాకర్ రెడ్డి, గురు శేఖర్, నరసింహులు, స్వర్ణలత, కిరణ్ కుమారి, రామయ్య, శ్రీనివాసులు, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వన్యప్రాణి (జింక )మృతి

రామాపురం జూలై 11. ప్రభాతవార్త



కర్నూలు చిత్తూరు 40వ జాతీయ రహదారి మండల పరిధిలోని పాలన్న గారి పల్లె సమీపంలో శుక్రవారం ఉదయం రోడ్డు దాటుతున్న వన్యప్రాణి (జింక)ను గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందినట్లు అటవీ శాఖ అధికారి భరణి కుమార్ తెలిపారు పాలన్న గారి పల్లి సమీపంలో శుక్రవారం ఉదయం వన్యప్రాణి (జింక) రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందినట్లు తెలిపారు పోస్టుమార్టం నిమిత్తం రామాపురం పశువైద్యశాలకు తరలించి పోస్టుమార్టం అనంతరం అడవి ప్రాంతంలోకి తీసుకెళ్లిదహనం చేసినట్లు ఆయన తెలిపారు.

## జనాభా పెంచాలని ముఖ్యమంత్రి చెప్పడం విడ్డూరం

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త )

ఎక్కువ మంది పిల్లల్ని కనండి, జనాభా పెరగాలి అని చంద్రబాబు పదేపదే చెప్పడం విడ్డూరమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పూల భాస్కర్ అన్నారు. శుక్రవారం 35వ ప్రపంచ జనాభా దినోత్సవ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ, లింగ సమానత్వం, పేదరికం, తల్లి ఆరోగ్యం, మానవ హక్కుల పై ప్రజల్లో అవగాహన కలిగించడం లక్ష్యంగా ప్రపంచ జనాభా దినోత్సవం లక్ష్యమన్నారు.

## జనాభా నియంత్రణ తోనే అభివృద్ధి



యర్రగుంట్ల జులై 11 ప్రభాతవార్త

జనాభా పెరుగుదల నియంత్రణతోనే అభివృద్ధి సాధ్యమని డాక్టరు గణేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా చిలమకూరు ఆరోగ్య కేంద్రం పరిధిలోని శ్రీ సాయి ప్రైవేట్ పాఠశాల నందు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం, కుటుంబం అభివృద్ధికి, జనాభా పెరుగుదల అవరోదమని, కుటుంబ యజమాని ఇద్దరు పిల్లలతో కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలన్నారు. ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం గర్భధారణ మధ్య ఆరోగ్యాకరమైన సమయం మరియు అంతరం తల్లి కావడానికి సరియేన వయసు, శరీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడు అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం కు నాగ మునిరెడ్డి డెప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పార్వతమ్మ, హెల్త్ సూపర్వైజర్ సుభద్రమ్మ, కరస్పాండెంట్ గంగరాజు యాదవ్ హెడ్ మాస్టర్, టీచర్స్, ఆరోగ్య సిబ్బంది రాంప్రసాద్, పుల్లమ్మ,గంగా భవాని, ఆశ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి



ఒంటిమిట్ట జులై 11( ప్రభాతవార్త)

డెంగ్యూ నివారణ మాసోత్సవాల్లో భాగంగా ఒంటిమిట్ట మండలం మంటపంపల్లె గ్రామంలోని పెన్నా ప్రాథమికోన్నత పాఠశాలలో డాక్టర్ హీరేంద్ర సింగ్, సిద్ధవటం సబ్ యూనిట్ ఆఫీసర్ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది శుక్రవారం డెంగ్యూ వ్యాధి, ఇతర వ్యాధుల నివారణకు విద్యార్థులకు సూచనలు, సలహాలిస్తూ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో యూనిట్ ఆఫీసర్ సుబ్బరాయుడు మాట్లాడుతూ ముఖ్యంగా డెంగ్యూ వ్యాధి పట్ల ఇతర వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మురికి కాలువల వద్ద కుంటల వద్ద దోమలు వ్యాప్తి చెందకుండా క్రిమి సంహారక మందులను ఉపయోగించాలన్నారు. ఎవరికైనా విపరీతమైన జ్వరము, నడుము నొప్పి, వాంతులు, తలనొప్పి, ఒళ్ళు నొప్పులు లక్షణాలు ఉన్నట్లయితే ఆలస్యం చేయకుండా సమీప ప్రాథమిక కేంద్రానికి వెళ్లి వైద్యం చేయించుకోవాలన్నాడు. బాలవివాహాలను ప్రోత్సహించకూడదన్నారు. ప్రోత్సహించినట్లయితే చట్టపరంగా శిక్షార్హులవుతారని ఊచలు లెక్క పెట్టవలసి వస్తుందన్నాడు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భాస్కర్ రెడ్డి, లక్ష్మీనరసమ్మ, వెంకటసుబ్బయ్య, ఏఎన్ఎం సరోజమ్మ, పాఠశాల కన్వీనర్ రామయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## వాహనం ఢీకొని మహిళాకు గాయాలు

ముద్దనూరు. జులై 11. ప్రభాతవార్త.

కడప తాడిపత్రి జాతీయ రహదారిలో శుక్రవారం ఉమ్మారెడ్డి పల్లె గ్రామ సమీపంలో అదే గ్రామానికి చెందిన ఈర్ల దేవమ్మ (65) సంవత్సరాలు రహదారిని దా టుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టడంతో తలకు బలమైన గాయం అయ్యి ముక్కు ద్వారా రక్తస్రావం అయినట్లు స్థానికులు తెలిపారు. కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం అందించగా సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని ప్రొద్దుటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికి త్స అందిస్తున్నట్లు సిబ్బంది పేర్కొన్నారు. మెరుగైన వైద్యం కొరకు కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి అక్కడ చికిత్స అనంతరం కోమా స్థితిలోకి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## జనాభా నియంత్రణపై అవగాహన కలిగి ఉండాలి




లక్కిరెడ్డిపల్లి జూ లై 11 ప్రభాతవాక

జనాభా నియంత్రణపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని దేవలంపల్లి వైద్య అధికారి జియావుల్ల పేర్కొన్నారు ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక దేవనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా పెరగడం వలన ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఉన్నాయని జనాభా నియంత్రణలో ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి అన్నారు బిడ్డ పుట్టిన తర్వాత మూడు సంవత్సరాలు వరకు రెండో బిడ్డకు గ్యాప్ ఇవ్వాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ దేవదానం సిహెచ్ఓ సరళ దేవి సూపర్వైజర్ మనీ ఏఎన్ఎంలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఐవైఎం పట్టణ నూతన అధ్యక్షుడిగా ఇస్మాయిల్

ప్రొద్దుటూరు జూలై 11 ప్రభాతవార్త

ఐడియల్ యూత్ మూమెంట్ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షునిగా ఇస్మాయిల్ జబివుల్లా ను నియమించినట్లు ఐ వైయం రాష్ట్ర అధ్యక్షులు కలీముల్లా ఖాన్ తెలిపారు. శుక్రవారం ఐడియల్ యూత్ మూమెంట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కలీముల్లా ఖాన్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతనంగా ఏర్పాటైన ఈ పట్టణ కార్యవర్గం 2025 నుండి 2027 వరకు పనిచేస్తుందని తెలిపారు సమాజంలో చెడును నిర్మూలించడానికి యువతను చెడు నుంచి వారించి మంచి వైపు ఆహ్వానించాలని సమాజంలో పేరుకుపోయిన అశ్లీలత మద్యపానం చెడు వ్యసనాల నుంచి యువతను కాపాడాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఐవైఎం ఉపాధ్యక్షులు బేపారి షఫీ జబీఉల్లాహ్ మరియు సభ్యులు పాల్గొన్నారు.




## పరిశుభ్రంగా ఉంటే దోమలను నివారించవచ్చు



లక్కిరెడ్డిపల్లి జూలై 11 ప్రభాతవార్త

మన చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే దోమలను నివారించవచ్చని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ జయరామయ్య పేర్కొన్నారు జాతీయ డెంగు నివారణ మహోత్సవం సందర్భంగా శుక్రవారం లక్కిరెడ్డిపల్లి లోని శుక్రవారం ఒకటి రెండు వార్డు హనుమాన్ గుండు పాత మసీదు ప్రాంతాలలోనీ మురికి కాలువలను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి ఆవరణంలో నీటి నిలువ తడి చెత్త లేకుండా చూడాలని ఇంటిలో నీరు నిల్వ ఎక్కువ రోజులు ఉంచుకోకూడదు అన్నారు వారానికి ఒక్కరోజు ప్రతి బాత్ రూమ్ లోని తొట్టెను శుభ్రం చేయాలన్నారు రాత్రి నిద్రించే సమయంలో దోమతెరలు మస్కిటో కాయిల్స్ ఉపయోగించి దోమలు నివారించుకోవాలన్నారు డెంగు మలేరియా చికెన్ గున్యా వ్యాధులు ప్రబలకొండ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో సిహెచ్వో శివరంజని హెల్త్ అసిస్టెంట్ రాజేంద్రప్రసాద్ ఏఎన్ఎంలు బేబీ ఆశా వర్కర్లు ఓర్పమ్మ లక్ష్మీదేవి కదిరి నిషా సరస్వతి మహాజాబీన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ యాజమాన్యాలకు తొత్తుగా విద్యాశాఖ

ఎడ్యుకేషన్ జూలై 11 ప్రభాతవార్త :



కడప అన్నమయ్య జిల్లాలో కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలల యాజమాన్యాల ఫీజుల దోపిడీని అరికట్టడంలో విద్యాశాఖ మరియు ఇంటర్ బోర్డు అధికారులు పూర్తిగా వైఫల్యం చెంది యాజమాన్యాలకు తొత్తుగా మారారని పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న ఆరోపించారు. ఉమ్మడి జిల్లాలో కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలల యాజమాన్యాలు ఇష్టానుసారంగా విచ్చలవిడిగా వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న విద్యార్థి యువజన సంఘాలు అనేక సార్లు ఫిర్యాదు చేసిన ఎటువంటి విచారణ కూడా ఆకస్మిక తనిఖీలు కూడా నిర్వహించలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి జిల్లాలో ఉన్న గుర్తింపు లేని పాఠశాలలు జూనియర్ కళాశాలలు పేర్లు ప్రకటించే విధంగా విద్యాశాఖ మరియు ఇంటర్ బోర్డు అధికారులకు జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా నాయకుడు మహేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ వేడుకల్లో అన్నమాచార్య విద్యార్థుల సేవలు



(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి కళ్యాణ వేడుకల్లో అన్నమాచార్య యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు వాలంటీర్ సేవలు నిర్వహించారు. విద్యార్థులు క్యూలైన్‌ల నిర్వహణ, కళ్యాణం విధానాలు సజావుగా జరగడంలో ప్రసాద కౌంటర్ల వద్ద సేవలు అందించడంలో వారి సేవలను సమర్థవంతంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎన్. మల్లికార్జున రావు "సామాజిక సేవా కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ అభివృద్ధికి, సమాజంతో మంచి సంబంధాలు ఏర్పరచుకోవడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎంవి నారాయణ మాట్లడుతూ ఇటువంటి కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనడం, వారికి సామాజిక బాధ్యతను అర్థం చేసుకోవడమే కాకుండా, సాంఘిక సేవల విలువను పెంపొందించడంలో ఒక గొప్ప అవకాశాన్ని అందిస్తుందన్నారు. అనంతరం వైస్ చైర్మన్ చొప్పా ఎల్లా రెడ్డి, "విద్యార్థులు చేసిన సేవలు మా యూనివర్సిటికి గర్వకారణమని మరిన్ని సేవలందించి, సాంఘిక బాధ్యతలను మరింతగా పెంపొందించాలని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్అండ్ ఎస్ విభాగాధిపతి డాక్టర్ ఎల్. ఓబులపతి, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కె జనార్దన్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి నాగముని, అధ్యాపకులు ఎన్ రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అనర్హులైన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోండి

బివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పునిత్


ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

మదనపల్లె, జులై 11 ప్రభాతవార్త :

అనర్హులైన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలంటూ బివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పునిత్ విన్నవించారు. బిటి కళాశాల ప్రిన్సిపాల్‌పై వచ్చిన ఆరోపణలపై విచారణకు విచ్చేసిన ఆర్‌జేడికి బహుజన యువసేన, విద్యార్థి సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిటి కళాశాలను ప్రభుత్వపరం చేస్తున్నట్లు విడుదలైన జీఓ అనంతరం ప్రభుత్వం టీచింగ్, అండ్ నాన్‌టీచింగ్ స్టాఫ్ జాబితాను కోరడం జరిగిందన్నారు. అప్పట్లో ఉన్న కరస్పాండెంట్ అవినీతికి పాల్పడుతూ అర్హత లేని అనర్హుల జాబితాను ప్రభుత్వంకు పంపడం జరిగిందన్నారు. దీనిపై అనేకసార్లు ఫిర్యాదు చేసినా ఉన్నతాధికారులు పట్టించుకోలేదన్నారు. కళాశాలలో జరుగుతున్న అవినీతి అక్రమాలు బయటపడుతాయని నివేధికను బయట పెట్టడం లేదన్నారు. విచారణ కమిటీల నివేధికలను బయట పెట్టకపోవడానికి కారణం ఏంటని ప్రశ్నించారు. ఎంతో చరిత్ర కలిగిన బిటి కళాశాలకు పూర్వ వైభవం తెచ్చి రద్దు చేసిన కోర్సులను తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అనర్హులైన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సంబంధిత అధికారులపై యూజిసికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు రమేష్, ఉత్తన్న, హరిక్రిష్ణ, శశికుమార్, వినయ్, జిలానిబాషా తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శుల నూతన కమిటీ అధ్యక్షునిగా మునిస్వామినాయక్

రామసముద్రం, జులై 11 ప్రభాతవార్త :

మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో కార్యదర్శుల మండల స్థాయి ఎంపికలు శుక్రవారం నిర్వహించారు. ఈ కమిటీలో నూతన అధ్యక్షునిగా మునిస్వామినాయక్, ఉపాధ్యక్షులుగా రెడ్డిశేఖర్, కోశాదికారిగా లత, ప్రధాన కార్యదర్శిగా మారప్ప, మీడియాప్రతినిధిగా రెడ్డిశేఖర్, కమిటీ సభ్యులుగా నాగరాజు, చిరంజీవి, ప్రకాష్, ఇర్ఫాన్, రమేష్, రెడ్డిప్రసాద్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ ఎన్నికలు ఇన్‌చార్జ్ ఎంపిడిఓ గఫూర్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా అధ్యక్షులు మునిస్వామినాయక్ మాట్లాడుతూ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. ఈ సమావేశంలో సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.


నూతన కార్యదర్శుల కార్యవర్గం

## ఆర్టీసి డిపోల గౌరవ అధ్యక్షులుగా నాగూర్‌వల్లి



గౌరవ అధ్యక్షున్ని సన్మానిస్తున్న దృశ్యం

మదనపల్లె, జులై 11 ప్రభాతవార్త :

పట్టణంలోని ఆర్టీసి వన్, టూ డిపోల గౌరవ అధ్యక్షునిగా టిడిపి సీనియర్ నాయకులు నాగూర్‌వల్లి(షోయాప్‌షీన) శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఏపిపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ 74వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఆర్టీసి ప్రాంగణంలో ఆయన గౌరవ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపిఎస్ ఆర్టీసి ఈయూ రెండు డిపోల సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే షాజహాన్‌బాషాల ఆధ్వర్యంలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకుల సహాయ సహకారాలతో ఈ గౌరవ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టానన్నారు. ఇటు ఆర్టీసికి, అటు తెలుగుదేశం పార్టీకి గుర్తింపు తెస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు దామోధర్‌రావు, కార్యదర్శి నరసయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవికుమార్, హజ్ కమిటీ సభ్యులు పఠాన్‌ఖాదర్ ఖాన్, రామ్మూర్తినాయుడు, పెద్దఎత్తున నాయకులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శుల సంఘం అధ్యక్షునిగా శేషగిరికుమార్


ఎంపిడిఓ కార్యాలయం వద్ద కార్యదర్శులు

కురబలకోట, జులై 11 ప్రభాతవార్త :

కురబలకోట మండలంలోని గ్రామ పంచాయితీ కార్యదర్శుల సంఘం అధ్యక్షునిగా కె.శేషగిరికుమార్(మట్టివారిపల్లె)ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయంలో సమావేశమై కార్యదర్శుల సంఘాన్ని ఏకగ్రీంగా ఎన్నుకొన్నారు. గౌరవ అధ్యక్షునిగా టి.ఉదయ్‌కుమార్(అంగళ్ళు), ఉపాధ్యక్షునిగా చంద్రకళ, ప్రధాన కార్యదర్శి ఎన్.రామప్పనాయుడున(తెట్టు), కోశాదికారిగా ఫిరోజ్, మీడియా ప్రతినిధిగా మహేంద్ర, కార్యవర్గసభ్యులు రమణ, షషబీనా, నరసింహులు, ప్రశాంతి, శివకుమార్, పురుషోత్తం ఆచారి, గురుమోహన్‌లను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శేషగిరికుమార్ మాట్లాడుతూ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషిచేస్తానని స్పష్టం చేశారు.

## తుంగావారిపల్లెలో తొలిఅడుగు కార్యక్రమం


ఇంటింటా కార్యక్రమం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

కురబలకోట, జులై 11 ప్రభాతవార్త :

కురబలకోట మండలం నందిరెడ్డిగారిపల్లె పంచాయితీలోని తుంగావారిపల్లెలో శుక్రవారం టిడిపి నాయకులు సుపరిపాలన-తొలిఅడుగు కార్యక్రమాన్ని తంబళ్లపల్లె ఇన్‌చార్జ్ దాసరపల్లె జయచంద్రారెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు రాజంపేట పార్లమెంటరీకార్యదర్శి షేక్, అయూబ్, శెట్టి సీతారామ్‌బాబు, గ్రామ కమిటీ అధ్యక్షులు లక్ష్మన్నలు మాట్లాడుతూ ఏడాది కూటమి పాలనలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిందని తెలిపారు. అన్నివర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షామీర్, బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం పథకాన్ని లోకేష్ ఆలోచనగా చెప్పడం దారుణం

ప్రొద్దుటూరు జులై 11 ప్రభాతవార్త



తల్లికి వందనం పథకం మంత్రి నారా లోకేష్ ఆలోచనగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పడం దారుణమని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఆయన విలేఖరులకు వీడియో సందేశాన్ని విడుదల చేశారు. గురువారం రాష్ట్రంలో జరిగిన మెగా పెరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో తల్లికి వందనం పథకం విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనల నుండి పుట్టిందని విద్యార్థుల సమక్షంలో పచ్చి అబద్ధాలు చెప్పడం దారుణం అన్నారు. 2019 ఎన్నికల ముందు మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆలోచన నుండి పుట్టిన అమ్మ ఒడి పథకానికి రూపకల్పన చేసిన సంగతిని గుర్తు చేశారు. ఇకనైనా ఇటువంటి చర్యలు మానుకోవాలని చంద్రబాబుకు సూచించారు.

## నిందితుడికి జైలు శిక్ష

రామసముద్రం జులై 11 ప్రభాతవార్త

స్కూటిరిస్టు మృతికి కారణమైన నిందితుడికి మదనపల్లి ఏడిజె కోర్టు జైలు శిక్ష విధించింది. రామసముద్రం ఎస్ఐ రమేష్ బాబు కథనం మేరకు పుంగనూరు ఏటవాకిలికి చెందిన చెంగారెడ్డి(52) రామసముద్రం లోని ఓబులు నాయునిపల్లె బస్టాఫ్ వద్ద 2012లో ఆటో తో బైను ఢీకొనగా కౌసర్ మృతి చెందాడు. ఈకేసులో చెంగారెడ్డికి పుంగనూరు కోర్టులో 2018న 6 నెలల జైలు శిక్ష విధించింది. ఆ తీర్పును సవాలు చేస్తూ మదనపల్లి ఏడిజె కోర్టులో నిందితుడు అప్పీలు చేసుకున్నాడు. ఆ తీర్పునే ఖరారు చేస్తూ శుక్రవారం ఏడిజే తీర్పు చెప్పారు.

## బాధితులకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగం

పీలేరు జూలై 11 ప్రభాతవార్త :

నియోజకవర్గంలోని కలికిరిలో అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆస్పత్రి లో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకుని ఎన్టీఆర్ వైద్య సేవ వర్తించని కొంతమంది సీఎంఆర్ఎఫ్ కింద సహాయం పొందడానికి దరఖాస్తు చేసుకోవడంతో, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను కలికిరి మండలం తమ స్వగృహం నగిరిపల్లిలో బాధిత బంధువులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు, అనారోగ్యం బారిన పడిన వారికి సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. కొన్ని సందర్భాల్లో బాధితులకు అత్యవసర వైద్యం కోసం ఆలస్యం కాకుండా "లెటర్ ఆఫ్ క్రెడిట్"ను కూడా ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిందని ఆయన బాధితులకు వివరించారు. 30. లక్షల 13. వేల 719 రూపాయలు సీఎం సహాయ నిధి 32 చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి తన చేతులు మీదుగా అందజేశారు.


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి

